క్లుప్తంగా

వేద పాఠశాలలో ఉచిత ప్రవేశాలు



భూపాలపల్లి రూరల్: భూపాలపల్లి మండలంలోని పంబాపూర్ గ్రామంలో శ్రీరాజరాజేశ్వరాస్వామి(మహేశ్వరాపురి)నందు రాజరాజేశ్వర గాయత్రీ వేద పాఠశాలలో ఉచిత ప్రవేశాలు నిర్వహిస్తున్నట్లు ఆలయధర్మ కర్త కనకవేని రాజయ్య తెలిపారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వేదపాఠశాల ప్రధానాచార్యులు వోల్వోజు సదానందచారితో కలిసి రాజయ్య మాట్లాడారు. విద్యపై ఆసక్తిగల వారు పాఠశాలలో చేరాలన్నారు. వైదిక సనాతన ధర్మంను కాపాడుట కోసం, సమాజంలో భక్తి(ముక్తి) పెంపొందించుటకొరకు వేద జ్ఞానాన్ని సమస్తమానవాళికి అందించుటకు ఈ పాఠశాల స్థాపించబడిందన్నారు. మూడు సంవత్సరాల నుంచి ఉచిత వేదంతోపాటు, భోజన వసతి కల్పించడం జరుగుతుందన్నారు. 8 వతరగతినుంచి ఆపై చదివిన వారు, 16 సంవత్సరాలపై బడిన వారు అర్హులన్నారు. వివరాలకు 99597 66292 సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు తుమ్మేటి రాంరెడ్డి, లక్కాకుల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

ఎక్సైజ్ దాడులు



టేకుమట్ల: మండలంలోని దుబ్యాల, బండపల్లి, ఎంపేడు గ్రామాల్లో ఎక్సైజ్ అధికారులు శుక్రవారం దాడులు నిర్వహించారు. దుబ్యాలలోని పోలుదాసరి పోశాలు ఇంట్లో సోదాలు చేసి 7లీటర్ల గుడుంబా, 40లీటర్ల బెల్లం పానకాన్ని గుర్తించారు. పానకాన్ని ధ్వంసం చేసి, గుడుంబాను స్వాధీనం చేసుకున్నారు. అలాగే బండపల్లి, ఎంపేడులోని బెల్ట్‌షాపులపై దాడులు నిర్వహించి మద్యాన్ని స్వాధీనం చేసుకుని నిర్వాహకులపై కేసు నమోదు చేసినట్లు ఎక్సైజ్ సీఐ ప్రవీణ్‌కుమార్ తెలిపారు. ఆయన వెంట ఎక్సైజ్ ఎస్సై మాన్‌సింగ్, రఘుపతి, బాస్కర్, విష్ణువర్ధన్, ఆదీష్‌సింగ్ ఉన్నారు.

తప్పిపోయిన బాలుడి అప్పగింత



భూపాలపల్లి అర్బన్: భూపాలపల్లి పట్టణంలోని అంబేడ్కర్ సెంటర్‌లో శుక్రవారం తప్పిపోయిన బాలుడిని స్థానిక పోలీస్‌లు వారి తల్లిదండ్రులకు అప్పగించారు. వివరాలు ఇలా ఉన్నాయి.. మండలంలోని దీక్షకుంట గ్రామానికి చెందిన రాజు, హేమలత దంపతులు 18నెలల బాబును తీసుకొని భూపాలపల్లికి వచ్చి బట్టలు కొనుగోలు చేస్తుండగా బాలుడు తప్పిపోయి బయటికి వచ్చారు. రోడ్డుపైన తిరుగుతుండగా గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. దీంతో బ్లూ కొటు పోలీస్ సిబ్బంది వారి తల్లిదండ్రులకు అప్పగించినట్లు తెలిపారు.

సీసీ కెమెరాల ఏర్పాటు



మహాముత్తారం: మండలంలోని కొర్లకుంట గ్రామంలో శుక్రవారం పోలీసుల ఆధ్వర్యంలో మూడు సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. అనంతరం వాటి ఉపయోగంపై గ్రామస్తులకు ఎస్సై సుధాకర్ వివరించారు. సీసీ కెమెరాల వల్ల అనుమానిత వ్యక్తులు సంచరించినట్లయితే వారి వివరాలు తెల్సుకోవడానికి సులభం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నవీన్‌తో పాటు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

మద్యం తాగి వాహనాలు నడుపొద్దు

గణపురం: మండలంలోని చెల్పూర్ ప్రధాన కూడలిలో సీఐ దాసారపు వేణుచందర్ శుక్రవారం వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా పలు వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేసి, వాహన పత్రాలను పరిశీలించారు. వాహనదారులను బ్రీత్ ఎనలైజర్‌తో పరీక్షించి పలువురికి జరిమానా విధించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రతీ ఒక్కరు డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని సూచించారు. మద్యం తాగి వాహనాలను నడుపొద్దని తెలిపారు.

నియామకం

కాళేశ్వరం: జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ డైరెక్టర్‌గా కాళేశ్వరం గ్రామానికి చెందిన దేవస్థానం డైరెక్టర్ అడప సమ్మయ్యను ఏకగ్రీవంగా శుక్రవారం నియమించారు. తన నియామకానికి సహకరించిన వారికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

జేపీఎస్‌ల సమస్యలు పరిష్కరించాలి



మొగుళ్లపల్లి: ప్ల కార్డులతో నిరసన వ్యక్తం చేస్తున్న జేపీఎస్‌లు



చిట్యాలలో..



మహాముత్తారంలో..



మల్హర్:

తమ సమస్యలు పరిష్కరించాలని జూనియర్ పంచాయతీ కార్యదర్శులు (జేపీఎస్) ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు జిల్లా వ్యాప్తంగా ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో జూనియర్ పంచాయతీ కార్యదర్శులు శుక్రవారం నిరవధిక సమ్మె చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తమ న్యాయమైన డిమాండ్లను నెరవేర్చడం కోసం రాష్ట్ర వ్యాప్తంగా సమ్మె బాట పట్టినట్లు తెలిపారు. జేపీఎస్‌లను వెంటనే సీనియర్ అసిస్టెంట్ పేస్కేల్‌తో రెగ్యులరైజ్ చేసి, పని చేసిన కాలాన్ని సర్వీస్ కాలంగా పరిగణించాలన్నారు. నాలుగు సంవత్సరాలలో పని చేసి వివిధ కారణాలతో మృతి చెందిన ప్రతి ఉద్యోగి కుటుంబంలో ఒకరికి కారుణ్య నియామకం చేపట్టాలని తెలిపారు. ప్రభుత్వం నుంచి హామీ వచ్చే వరకు సమ్మె కొనసాగుతుందని పేర్కొన్నారు.

- సాక్షి నెట్‌వర్క్



రేగొండలో మాట్లాడుతున్న సత్యనారాయణరావు



మహదేవపూర్‌లో..



టేకుమట్లలో..

ఆయిల్‌పామ్‌తో అధిక లాభాలు



అవగాహన కల్పిస్తున్న సునీల్‌కుమార్

చిట్యాల: మండలంలోని చల్లగరిగ గ్రామ పంచాయతీ ఆవరణలో ఉద్యానశాఖ ఆధ్వర్యంలో ఆయిల్‌పామ్ సాగుపై శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉద్యానశాఖ అధికారి సునీల్ కుమార్ మాట్లాడుతూ.. ఆయిల్‌పామ్ సాగు, యాజమాన్య పద్ధతులు, అందించే రాయితీ వివరాలను రైతులకు వివరించారు. రైతులకు మిగతా అన్ని రకాల పంటలతో పోలిస్తే ఆయిల్‌పామ్‌తో ప్రయోజనాలను ఉంటాయన్నారు. మూడు సంవత్సరాల వరకు అంతర పంటల కింద ఆదాయం పొందే వెసులుబాటు ఈ పంటలో ఉంటుందన్నారు. పంటలో ఎటువంటి చీడపీడల బెడద ఉండదని, రైతులకు పెట్టుబడి ఖర్చులు తగ్గి నికర ఆదాయం పెరుగుతుందన్నారు. ఆసక్తి ఉన్న రైతులు దగ్గరలో ఉన్న వ్యవసాయ విస్తరణ అధికారులకు, మండల వ్యవసాయ అధికారికి, ఆయిల్ పంప్ కంపెనీ ప్రతినిధులకు, ఉద్యాన శాఖ అధికారులకు గానీ దరఖాస్తులను అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ రూపిక, ఆయిల్‌పామ్ కంపెనీ ప్రతినిధి అరవింద్, రైతులు సామల వెంకటేశ్వర్లు, చాడ సమ్మిరెడ్డి, పర్వతాలు తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాల్లో అన్నప్రాసన



అన్నప్రాసన చేస్తున్న దృశ్యం

చిట్యాల: మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్రీ స్కూల్ గ్రాడ్యుయేషన్ డే, అన్నప్రాసన కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పిల్లల ప్రగతికి సంబంధించిన నివేదికలను పిల్లల తల్లిదండ్రులకు అందించడంతో పాటు పిల్లలకు రకరకాల అలంకరణ చేసి బహుమతులను అందించారు. స్థానిక ఎంపీటీసీలు దబ్బెట అనిల్, కట్కూరి పద్మ నరేందర్ ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. పిల్లలకు అన్ని రకాల పౌష్టికాహారం అందేలా కృషి చేస్తూ ఆటపాటలతో పాటు విద్యను అందిస్తున్న అంగన్‌వాడీ టీచర్లను అభినందించారు. మూడు సంవత్సరాలు నిండిన పిల్లల్ని తప్పనిసరిగా సెంటర్లకు పంపించాలని కోరారు. అంగన్‌వాడి సెంటర్ల ద్వారా ప్రభుత్వం అందించే సేవలను ప్రజలు పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలన్నారు. అంగన్‌వాడీ టీచర్లు అందించే సూచనలు, సలహాలను మహిళలు తప్పనిసరిగా పాటించి ఆరోగ్యంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు సంధ్యారాణి, సుజాత, అరుణ, జ్యోతి, భాగ్యలక్ష్మి, భగ్యమ్మ, ఆయాలు, తల్లులు పాల్గొన్నారు.

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ప్రజాప్రతినిధులు

మొగుళ్లపల్లి: రైతు సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని ఎంపీపీ యార సుజాత, జెడ్పీటీసీ జోరుక సదయ్య, పీఏసీఎస్ చైర్మన్ సంపెల్లి నర్సింగరావు అన్నారు. మండలంలోని ఇస్సిపేట, మొట్లపల్లి, ముల్కలపల్లి గ్రామాల్లో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను శుక్రవారం వారు ప్రారంభించి మాట్లాడారు. రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలన్నారు. దళారులను నమ్మి మోసపోవద్దన్నారు. రైతును రాజు చేయడమే తెలంగాణ ప్రభుత్వ ధ్యేయమన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు చదువు అన్నారెడ్డి, సర్పంచ్ నరహరి పద్మ, ఎంపీటీసీ చదువు రాంచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నిధుల కేటాయింపుపై హర్షం



మాట్లాడుతున్న ముస్లిం నాయకులు

కాటారం: మండలంలోని మైనార్టీల అభ్యున్నతి కోసం మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు, జెడ్పీ చైర్‌పర్సన్ జక్కు శ్రీహర్షిణిరాకేశ్ నిధులు మంజూరు చేయడంపై మండల మైనార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. మండల కేంద్రంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు. ఎమ్మెల్యే నిధుల నుంచి రూ.15 లక్షలు, జెడ్పీ చైర్మన్ నిధుల నుంచా రూ.15 లక్షల నిధులను ముస్లిం మైనార్టీలకు సంబంధించిన పలు అభివృద్ధి పనులకు మంజూరు చేసినట్లు తెలిపారు. గారెపల్లి మజీదు, అంకుషాపూర్, ఇబ్రహీంపల్లి కబ్రిస్తాన్, ఈద్గా ప్రాంగణం, కంపౌండ్‌వాల్ నిర్మాణాల కోసం నిధులు కేటాయించినట్లు పేర్కొన్నారు. మజీద్, ఈద్గాల అభివృద్ధి పనుల కోసం ఎమ్మెల్యే, జెడ్పీ చైర్‌పర్సన్ ప్రత్యేకంగా నిధులు కేటాయించడంపై కృతజ్ఞతలు తెలిపారు.ఈ సమావేశంలో మజీద్ ఇమామ్ సిద్దిక్, క్యాషియర్ షేక్, నసీర్, సాదిక్, హబీబ్, రషీద్, బషీర్, రహీం, లడ్డు తదితరులు పాల్గొన్నారు.

వీఓఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలి

భూపాలపల్లి రూరల్: ఐకేపీ వీఓఏలపై రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి విడనాడి వారిని సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గండ్ర సత్యనారాయణరావు డిమాండ్ చేశారు. శుక్రవారం కలెక్టరేట్ కార్యాలయం ఎదుట వీఓఏలు చేస్తున్న దీక్ష శిబిరాన్ని సందర్శించి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వీఓలు సమ్మె చేయడానికి ప్రభుత్వమే కారణమన్నారు. ప్రభుత్వం వీవోఏలకు ఇచ్చిన హామీలు అమలు చేయకపోగా, పని భారం పెంచిందన్నారు. కౌన్సిలర్ దాట్ల శ్రీనివాస్, ముఖ్య నాయకులు అంబాల శ్రీనివాస్, ఉడుత మహేందర్, నగునూరి రజినీకాంత్, రామేశ్వర్ రావు, తోట రంజిత్, పృథ్వీ, చరణ్ నాయకులు పాల్గొన్నారు.

బీజేపీలో పలువురి చేరిక



పార్టీ కండువా కప్పుతున్న సునీల్‌రెడ్డి

కాటారం: కాటారం మండలానికి చెందిన పలువురు శుక్రవారం మంథనిలోని బీజేపీ కార్యాలయంలో రాష్ట్ర నాయకుడు చంద్రుపట్ల సునీల్‌రెడ్డి ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. కొత్తగా పార్టీలో చేరిన వారికి సునీల్‌రెడ్డి కండువా కప్పి ఆహ్వానించారు. బీజేపీ కేంద్రంలో చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు, ప్రధానమంత్రి మోదీ పరిపాలన విధానానికి ఆకర్షితులై బీజేపీలో చేరినట్లు వారు తెలిపారు. నూతనంగా పార్టీలో చేరిన వారిలో బొడ్డు శివకుమార్, దుర్గయ్య, రామిళ్ల రవి, శ్రీధర్, యశ్వంత్, సారమ్మ, సమ్మక్క, బొడ్డు సమ్మక్క, పోసక్క, తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కో కన్వీనర్ నాంపల్లి రమేష్, మండల అధ్యక్షుడు బొమ్మన భాస్కర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి పూసాల రాజేంద్రప్రసాద్, నాయకులు నారాయణ, బోగోజు శ్రీనివాస్, మల్లిఖార్జున్, బూడిద తిరుపతి, మధూకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కంటి పరీక్షలు చేయించుకోవాలి



కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభిస్తున్న ప్రజాప్రతినిధులు

మొగుళ్లపల్లి: కంటి వెలుగు శిబిరంలో ప్రతి ఒక్కరూ కంటి పరీక్షలు చేయించుకోవాలని ఎంపీపీ యార సుజాతసంజీవరెడ్డి, జెడ్పీటీసీ జోరుక సదయ్య అన్నారు. శుక్రవారం మండలంలోని చింతలపల్లి గ్రామంలో గ్రామ పంచాయతీ ఆవరణలో వైద్యాధికారిని నాగరాణి, నవిత ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు కార్యక్రమాన్ని సర్పంచ్ లడె సమ్మక్కతో కలిసి వారు ప్రారంభించి మాట్లాడారు. పేదలకు వరం కంటి వెలుగని 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, అంగన్‌వాడీ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

పరామర్శ



పరామర్శిస్తున్న ఎమ్మెల్సీ సిరికొండ

చిట్యాల: మండల కేంద్రానికి చెందిన చెందిన చేరి సంపత్, వీణవంక గణేష్, తిర్మలాపూర్ గ్రామానికి చెందిన తోట సంజీవ్, జూకల్ గ్రామానికి చెందిన కురిమిళ్ల లక్ష్మీ, చల్లగరిగ గ్రామానికి చెందిన బాలగోని వెంకటలక్ష్మి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. దీంతో బాధిత కుటుంబాలను ఎమ్మెల్సీ మధుసూదనాచారి శుక్రవారం పరామర్శించి వారి చిత్ర పటాలకు నివాళులర్పించి, ఆర్థిక సాయం అందజేశారు. అలాగే చిట్యాలకు చెందిన గుర్రపు గట్టయ్య ఇటీవల తాడి చెట్టుపై నుంచి పడి తీవ్ర గాయాలు కావడంతో ఆయన యోగ క్షేమాలను తెలుసుకుని అన్ని రకాల ఆదుకుంటామన్నారు. ఆయన వెంట బీఆర్‌ఎస్ నాయకుడు చింతల రమేష్, కామిడి రత్నాకర్‌రెడ్డి, హరికృష్ణ, జాలిగపు కిష్టయ్య, కర్రె అశోక్‌రెడ్డి, నోముల నాగరాజు, కోడెల రాజమల్లు, జన్నే యుగేందర్, గురుకుంట్ల కిరణ్, కంచర్ల కుమారస్వామి, జంబుల చంద్రమౌళి, రవీందర్, తదితరులు ఉన్నారు.

కత్తి సంపత్‌కు అభినందన



టేకుమట్ల: ఆర్‌ఎంపీ, పీఎంపీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన బీఆర్‌ఎస్ జిల్లా నాయకుడు కత్తి సంపత్‌ను శుక్రవారం హనుమకొండలో ఎమ్మెల్సీ మధుసూదనాచారి అభినందించారు. సంఘ బలోపేతానికి కృషి చేస్తూ, సమస్యల పరిష్కరించడంలో పరముందుండాలని సూచించారు. అనంతరం శాలువాతో సన్మాంచారు. ఆయన వెంట బీఆర్‌ఎస్ నాయకులు ఉన్నారు.

కేసులు సరికాదు

టేకుమట్ల: అక్రమార్కులను వదిలి, అమాయకులపై ఎక్సైజ్ అధికారులు కేసులు పెట్టడం సరికాదని బీజేపీ జిల్లా నాయకుడు బట్టల మొగిళి తెలిపాడు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ.. మండల కేంద్రంలో ప్రభుత్వ నిభందనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న వైన్ షాపులో బెల్ట్‌షాపులకు అధిక ధరలకు విక్రయిస్తూ అక్రమాలకు పాల్పడుతున్న వారిని వదిలిపెట్టి అమాయక ప్రజలపై కేసులు పెట్టడం సరికాదన్నారు. నిజాయితీగా విధులు నిర్వర్తించాలిస్సిన ఎక్సైజ్ అధికారులు అక్రమార్కులు ఇచ్చే కమీషన్లకు బానిసలుగా మారి అమాయకులపై కేసులు పెట్టడంలో అంతర్యమేంటని ప్రశ్నించారు. ఇప్పటికైనా ఎక్సైజ్ అధికారులు నిజాయితీగా విధులు నిర్వర్తిస్తూ అక్రమంగా మద్యాన్ని అధిక ధరలకు విక్రయిస్తున్న వైన్‌షాపులపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

మొక్కలు నాటేందుకు స్థలాల గుర్తింపు



స్థలాలను గుర్తిస్తున్న అధికారులు

మహదేవపూర్: మండలంలో మొక్కలు నాటేందుకు ఎంపీడీఓ రవీంద్రనాథ్ ఇరిగేషన్ శాఖ ఇంజనీర్లతో కలిసి స్థలాలను గుర్తించారు. హరితహారం కార్యక్రమంలో మొక్కలు నాటేందుకు ఇరిగేషన్ ల్యాండ్స్‌లో అనువైన స్థలాలు గుర్తించేందుకు లక్ష్మీ బ్యారేజ్, మేడిగడ్డ ప్రాంతంలో పరిశీలించినట్లు తెలిపారు. వారితో పాటు ఉపాధిహామీ ఏపీఓ రమేష్, ఇరిగేషన్ ఏఈలు శ్రీనివాస్, సాయి చరణ్, భరత్, వౌలి, మరియు కిరణ్ టెక్నికల్ అసిస్టెంట్ తదితరులు ఉన్నారు.

గరిష్ట వేతనం పొందేలా చూడాలి



మాట్లాడుతున్న ఎంపీడీఓ శంకర్‌నాయక్

కాటారం: ఉపాధిహామీ పనులు చేస్తున్న కూలీలు గరిష్ట వేతనం రూ.272 పొందేలా టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు చర్యలు తీసుకోవాలని ఎంపీడీఓ శంకర్‌నాయక్ ఆదేశించారు. మండలంలోని గంగారంలో కొనసాగుతున్న ఉపాధిహామీ పనులను శుక్రవారం ఎంపీడీఓ పరిశీలించారు. కూలీల హాజరు, పనులు కొనసాగుతున్న తీరుపై ఆరా తీశారు. కలెక్టర్ ఆదేశాల మేరకు కూలీలకు లబ్ధి జరిగేలా పనులు చేయించాలని సూచించారు. కూలీలు రోజువారిగా అత్యధిక వేతనం పొందేలా సూచనలు చేస్తూ నిర్ణత కొలతల ప్రకారం పనులు చేయించాలని తెలిపారు. గంగారంలోని కూలీలు అతితక్కువగా రూ.91 కూలి పొందుతున్నారని వారు కనీస వేతనం రూ.210 పొందేలా అధికారులు వారికి అవగాహన కల్పించి పనులు చేయించాలని పేర్కొన్నారు. ఎంపీడీఓ వెంట ఏపీఓ వెంకన్న, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్, మేట్లు ఉన్నారు.

వాల్‌పోస్టర్ ఆవిష్కరణ



భూపాలపల్లి రూరల్: వాల్‌పోస్టర్లు ఆవిష్కరిస్తున్న నాయకులు



మొగుళ్లపల్లిలో..

భూపాలపల్లి రూరల్: దళిత్ శక్తి ప్రోగ్రాం(డీఎస్‌పీ) వ్యస్థాపకుడు విశారదన్ మహారాజ్ చేపట్టిన 10వేల కిలోమీటర్ల స్వరాజ్య పాదయాత్ర ముగింపు బహిరంగ సభ ఈ నెల 30న హైదరాబాద్ సరూర్ నగర్ స్టేడియంలో నిర్వహించనున్నట్లు డీఎస్‌పీ ప్రధాన కార్యదర్శి దొమ్మటి రవీందర్ తెలిపారు. శుక్రవారం భూపాలపల్లి మండలంలోని పెద్దాపూర్ గ్రామంలో ముగింపు సభ వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు ఓంకార్, నాయకులు రాజ్‌కుమార్, రంజిత్, సంపత్, మోహన్, బాబు, సదయ్య, ఐలయ్యతో పాటు తదితరులు పాల్గొన్నారు.

మొగుళ్లపల్లి: డీఎస్పీ అధినేత డాక్టర్ విశారదన్ మహారాజ్ చేపట్టిన పదివేల కిలోమీటర్ల పాదయాత్ర ఈనెల 30న హైదరాబాద్ ఎబీనగర్‌లోని సరూర్ నగర్ ఇండోర్ స్టేడియంలో ముగుస్తుందని మండల అధ్యక్షుడు జన్నే లక్ష్మణ్ తెలిపారు. ఈ మేరకు ముగింపు సభ వాల్‌పోస్టర్‌ను జెడ్పీటీసీ జోరుక సదయ్య ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ రాష్ట్ర కమిటీ సభ్యులు మంద రమేష్, మండల ఉపాధ్యక్షుడు బండారి కుమార్, పిడిసిల్ల గ్రామ అధ్యక్షుడు కట్ల కుమార్ ఉన్నారు.

అనాథ చిన్నారులకు చేయూత

సాక్షి స్పందన



చిన్నారులతో విద్యుత్ అకౌంట్స్ సంఘం నాయకులు

కాటారం: మండలంలోని మద్దులపల్లిలో తల్లిదండ్రులు మృతి చెందడంతో అనాథలుగా మారి ముగ్గురు చిన్నారులకు ఇబ్బందులు పడుతున్నారు. దీంతో 'చిన్న వయస్సులో పెద్ద కష్టం' అనే పేరిట 'సాక్షి'లో గురువారం ప్రచురితమైంది. ఈ కథనానికి చలించిపోయిన విద్యుత్ అకౌంట్స్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ ఉద్యోగులు చిన్నారులకు బాసటగా నిలిచారు. శుక్రవారం మద్దులపల్లికి చేరుకొని చిన్నారులను స్థితిగతులపై ఆరా తీసి మనోధైర్యాన్ని నింపారు. అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంజయ్య ముగ్గురు చిన్నారులకు సంవత్సరం పాటు అవసరమయ్యే నిత్యావసర సరుకులు, వంటసామగ్రి, బెడ్‌షీట్స్ అందజేసి మానవతా దృక్పథాన్ని చాటుకున్నారు. శిథిలావస్థలో ఉన్న ఇంటిని మరమ్మతు చేయించి నివాసయోగ్యంగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. ఇంటి నిర్మాణానికి సంబంధించి కొంత సొమ్మును గ్రామపెద్దల సమక్షంలో మేస్త్రీలకు అందజేశారు. భవిష్యత్‌లో పిల్లల చదువు కోసం అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అనాథ పిల్లల జీవితాల్లో వెలుగులు నింపేలా కథనం ప్రచురించిన 'సాక్షి' కృషిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ ఇంజనీర్ శివశంకర్, ఉపాధ్యక్షుడు శ్యామలరావు, జెన్కో సెక్రటరీ అశోక్, సహాయ సెక్రటరీ శ్రీనివాస్, రీజినల్ ప్రెసిడెంట్ నరేందర్ పాల్గొన్నారు.